R.N.I.No.TELMUL/2016/73158,
HSE No.1051/2023-2025.

[Price : ₹. 10-00.

RIGHT TO INFORMATION

తెలంగాణ రాజ పత్రము

# THE TELANGANA GAZETTE

## PART - II EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 35] HYDERABAD, FRIDAY, JANUARY 31, 2025.

## NOTIFICATIONS BY GOVERNMENT

——x——

## FINANCE DEPARTMENT

***(DCM)***

AUCTION OF 22 YEARS TELANGANA GOVERNMENT STOCK (SECURITIES) 2047.

**SPECIFIC NOTIFICATION**
**GOVERNMENT OF TELANGANA**
**FINANCE DEPARTMENT**

Hyderabad,
Date:31-01-2025.

**NOTIFICATION**

**No.319 (L)/A1/DCM/2024-25.-** Government of Telangana hereby notifies the sale of Telangana Government Stock (Securities) of **22 years** tenure for an aggregate amount of **RS.1000.00 Crores** (Nominal). The sale will be subject to the terms and conditions spelt out in this notification (called specific notification) as also the terms and conditions specified in the General Notification No.**2912-B/89/A2/DCM/2014,** Dated: Sep 4, 2014 of Government of Telangana.

**Object of the Loan :**

1. i) The proceeds of loan will be used for financing, particularly of capital and developmental nature included in the Annual Plan of the Telangana State.

   ii) Consent of Central Government has been obtained to the floatation of this loan as required by Article 293 (3) of the Constitution of India.

**Method of Issue :**

2. Government stock will be sold through the Reserve Bank of India, Mumbai Office (P.D.O) Fort, Mumbai - 400 001 by auction in the manner as prescribed in paragraph 6.1 of General Notification No.**2912-B/89/A2/DCM/2014**, dated Sep 4, 2014 at a coupon rate to be determined by the Reserve Bank of India at the Yield based auction under multiple price format.

**Allotment to Non-competitive Bidders :**

3. The Government stock up to 10% of the notified amount of the sale will be allotted to eligible individuals and institutions subject to a maximum limit of 1% of the notified amount for a single bid as per the Revised Scheme for Non-competitive Bidding Facility in the Auctions of State Government Securities of the General Notification (Annexure-II).

**Place and Date of Auction**

4. The auction will be conducted by the Reserve Bank of India, at its Mumbai office, Fort, Mumbai - 400 001 on **February 04, 2025.** Bids for the auction should be submitted in electronic format, on the Reserve Bank of India core Banking Solution (E-Kuber) System as stated below on **February 04, 2025.**

(a) The competitive bids shall be submitted electronically on the Reserve Bank of India Core Banking Solution (E-Kuber) System between **10:30 A.M.** and **11:30 A.M.**

(b) The non-competitive bids shall be submitted electronically on the Reserve Bank of India Core Banking Solution (E-Kuber) System between **10:30 A.M.** and **11:00 A.M.**

**Result of the Auction**

5. The result of the auction shall be displayed by the Reserve Bank of India, on its website on the same day. The payment by successful bidders will be on **February 05, 2025.**

**Method of Payment**

6. Successful bidders will make payments on **February 05, 2025** before close of banking hours by means of cash, banker's cheque/pay order, demand draft payable at Reserve Bank of India, Mumbai/Hyderabad or a cheque drawn on their account with Reserve Bank of India, Mumbai (Fort)/Hyderabad.

**Tenure**

7. The Stock will be of **22 years** tenure. The tenure of the stock will commence on **February 05, 2025.**

**Date of Repayment**

8. The loan will be repaid at par on **February 05, 2047.**

**Rate of Interest**

9. The cut off yield determind at the auction will be the coupon rate percent per annum on the stock sold at the auction. The interest will be paid every half yearly on **August 05 and February 05.**

**Eligibility of Securities**

10. The investment in Government Stock will be reckoned as an eligible investment in Government Securities by banks for the purpose of Statutory Liquidity Ratio (SLR) under Section 24 of the Banking Regulation Act, 1949. The stocks will qualify for the ready forward facility.

**Hyderabad,**
**31-01-2025.**
.

**( Sd/-),**
*for Special Chief Secretary to Government,*
*Finance Department.*

## Revised Scheme for Non-competitive Bidding Facility in the Auctions of State Government Securities

*(Annex-II of the General Notification)*

**I. Objective:**

With a view to encouraging wider participation and retail holding of Government Securities, it is proposed to allow participation of eligible individuals and institutions on **"non-competitive"** basis in the auctions of State Government securities. Accordingly, non-competitive bids up to 10 percent of the notified amount will be accepted in the auctions of State Government securities. The reserved amount will be within the notified amount.

**II. Eligibility:**

Participation on a non-competitive basis in the auctions of State Government securities will be open to investors who satisfy the following:

(i) Do not maintain current account (CA) or Subsidiary General Ledger (SGL) account with the Reserve Bank of India.

**Exceptions: Regional Rural Banks (RRBs) and cooperative Banks shall be covered under this Scheme in view of their statutory obligations.**

(ii) Make a single bid for an amount not more than **1 per cent** of notified amount (face value) per auction.

(iii) submit their bid through any one bank or PD offering this scheme.

**Exceptions: Regional Rural Banks (RRBs) and cooperative Banks that maintain SGL account and current account with the Reserve Bank of India shall be eligible to submit their non-competitive bids directly.**

**III. Coverage:**

Subject to the conditions mentioned above, participation on "non-competitive" basis is open to any person including firms companies, corporate bodies, institutions, provident funds, trusts, and any other entity as may be prescribed by RBI. The minimum amount for bidding will be Rs.10,000 (face value) and thereafter in multiples in Rs.10,000 as hitherto for investment in State Government securities.

**IV. Other Operational Guidelines:**

1. It will not be mandatory for the retail investor to maintain a "Gilt Account (under Constituent Subsidiary General Ledger (CSGL facility) with the bank or PD through whom they wish to participate. However, an investor can make only a single bid under this scheme. An undertaking to the effect that the investor is making only a single bid will have to be obtained and kept on record by the bank or PD.

2. Each bank or PD on the basis of firm orders received from their constituents may submit application wise bids through NDS. The firm orders received from others (i.e. non constituents) may be submitted in physical application forms to the PDO. The physical application may be a single bid for the aggregate amount of all the customers. Particulars of individual customer viz, name and amount shall be provided as Annex to the bid.

3. Allotment under the non-competitive segment to the bank or PD will be at the weighted average rate of yield/price that will emerge in the auction on the basis of the competitive bidding. The securities will be issued to the bank or PD against payment on the date of issue irrespective of whether the bank or PD has received payment from their clients.

4. In case the aggregate amount of bid is **more than the reserved amount** (i.e. 10 percent of notified amount) pro rata allotment would be made. In case of partial allotment, it will be the responsibility of the bank or PD to appropriately allocate securities to their clients in a transparent manner.

5. In case the aggregate amount of bids is **less than the reserved amount,** the shortfall will be taken to competitive portion of the notified amount.

6. Security would be issued only in SGL form by RBI. RBI would credit either the main SGL account or the CSGL account of the bank or PD as indicated by them. The facility for affording credit to the main SGL account is for the sole purpose of servicing investors who are not their constituents. Therefore, the bank or PD would have to indicate clearly at the time of tendering the non-competitive bids the amounts (face value) to be credited to their SGL

account and the CSGL account. Delivery in physical form from the main SGL account is permissible at the instance of the investor subsequently.

7. It will be the responsibility of the bank or the PD to pass on the securities to their clients. Except in extraordinary circumstances, the transfer of securities to the clients shall be completed within **five** working days from the date of issue.

8. The bank or PD can recover up to **six paise per Rs.100 as brokerage/ commission/service charges** for rendering this service to their clients. However, such costs may be recovered and accounted for separately from the clients and should not be built into the price. In case the transfer of securities is effected subsequent to the issue date of the security, the consideration amount payable by the client to the bank or PD would also include accrued interest from the date of issue.

9. Modalities for obtaining payment from client towards cost of the securities, accrued interest wherever applicable and brokerage/commission/ service charges may be worked out by the bank or PD as per agreement with the client. It may be noted that no other costs such as funding costs should be built into the price or recovered from the client.

10. Banks and PDs will be required to furnish information relating to operations under the Scheme to the Reserve Bank of India (Bank) as may be called for from time to time within the time frame prescribed by the Bank.

**V. Review of the Scheme:**

The aforesaid guidelines are subject to **review by the Bank** and accordingly, if and when considered necessary the Scheme will be modified in consultation with the State Governments.

**Hyderabad,**
**31-01-2025.**
.

**(Sd/-),**
*for Special Chief Secretary to Government,*
*Finance Department.*

**PRESS COMMUNIQUE**

Government of Telangana has announced the sale of **22 years** dated security in the form of stock to the Public by auction for an aggregate amount of **Rs. 1000.00 crores**. The auction will be conducted by the Reserve Bank of India at its Mumbai Office on **February 04, 2025.**

**Hyderabad,**
**31-01-2025.**

**(Sd/-),**
*for Special Chief Secretary to Government,*
*Finance Department.*

**నిర్దిష్ట ప్రకటన**

**తెలంగాణ ప్రభుత్వం**

**ఆర్థిక శాఖ**

**ప్రకటన**

హైదరాబాద్,
**తేది: 31-01-2025.**

**నెం.319(ఎల్)/ఎ1/డి.సి.ఎమ్./2024-2025.-** తెలంగాణ ప్రభుత్వం, **రూ. 1000.00** కోట్ల (నామమాత్రం) సమిష్టి మొత్తానికి **22** సంవత్సరాల కాలపరమితి గల రాష్ట్ర ప్రభుత్వ స్టాకు ( సెక్యూరిటీలు) విక్రయాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తున్నది. విక్రయం, ఈ ప్రకటన (నిర్దిష్ట ప్రకటన అనిపిలిచే)లో తెలియజేయబడిన నియమ నిబంధనలకు, అంతేగాక తెలంగాణ ప్రభుత్వం **సెప్టెంబరు** 04, 2014 తేది గల సవరించిన సాధారణ ప్రకటన **నెం.2912-బి/89/ఎ2/డి.సి.ఎం/2014** లో నిర్దిష్ట పర్చిన నియమ నిబంధనలకు లోబడి వుంటుంది.

**రుణ ఉద్దేశం:** 1. అ) 2023-2024 సంవత్సరమునకు వార్షిక ప్రణాళికలో చేర్చిన పథకములకు, ప్రత్యేకించి పెట్టుబడి, అభివృద్ధి స్వభావం గల వాటి ఖర్చునకు ఈ రుణం వినియోగించబడును.

ఆ) భారత రాజ్యాంగంలోని 293(3) పరిచ్ఛేదం ద్వారా కోరిన రీతిగా ఈ రుణం జారీ కోసం కేంద్ర ప్రభుత్వ ఆమోదాన్ని పొందదమయింది.

**జారీ విధానం**

2. ప్రభుత్వ స్టాకును, మల్టిపుల్ ప్రైస్ ఫార్మాట్ క్రింద దిగుమతి ప్రాతిపదిక వేలం పాటలో భారతీయ రిజర్వుబ్యాంకుచే నిర్ణయించబోయే కూపన్ రేటుతో **సెప్టెంబరు** 04, 2014 తేదీ గల సవరించిన సాధారణ ప్రకటన **నెం. 2912-బి/89/ఎ2/డి.సి.ఎం/2014** లోని **6.1** పేరాలో నిర్దిష్ట పర్చిన విధంగా వేలంద్వారా భారతీయ రిజర్వు బ్యాంకు ముంబయి కార్యాలయం (పిడిఓ), ఫోర్టు, ముంబాయి-400001 వారి ద్వారా విక్రయించడమవుతుంది.

**పోటీలేని వేలంపాటదారులకు జారీచేయుట**

3. విక్రయించడానికి ప్రకటించబడిన మొత్తంలో 10 శాతం వరకు ప్రభుత్వ స్టాకును అర్హతగల వ్యక్తులకు, సంస్థలకు కేటాయించడమవుతుంది. అయితే, తెలంగాణ ప్రభుత్వం **సెప్టెంబరు** 04, 2014 తేదీ గల సవరించిన సాధారణ ప్రకటన **నెం. 2912-బి/89/ఎ2/డి.సి.ఎం/2014**లోని రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీల వేలంలో పోటీలేని వేలంపాట సదుపాయం (సవరించిన) కోసం గల పథకం ప్రకారం ఏక వేలం పాటకు ప్రకటించిన మొత్తంలో గరిష్టంగా 1 శాతానికి లోబడి కేటాయింపు వుండాలి.

**వేలం నిర్వహించే ప్రదేశం, తేదీ**

4. భారత రిజర్వు బ్యాంకు వేలాన్ని ఆ బ్యాంకు ముంబాయి కార్యాలయం, ఫోర్టు, ముంబాయి - 400001లో **ఫిబ్రవరి 04, 2025** వ తేదీన నిర్వహించడమవుతుంది. వేలం కోసం బిడ్లను **ఫిబ్రవరి 04, 2025** వ తేదీన దిగువ వివరించిన విధంగా భారత రిజర్వు బ్యాంకు కోర్ బ్యాంకింగ్ (ఇ-కుబేర్) సిస్టమ్ ద్వారా ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లో సమర్పించాలి.

(ఎ) పోటీ వేలంపాటలను, భారత రిజర్వు బ్యాంకు కోర్ బ్యాంకింగ్ (ఇ-కుబేర్) సిస్టమ్ ద్వారా ఎలక్ట్రానిక్ విధానంలో ఉదయం 10.30 - 11:30 గంటల మధ్య సమర్పించాలి.

(బి) పోటీలేని వేలంపాటలను, భారత రిజర్వు బ్యాంకు కోర్ బ్యాంకింగ్ (ఇ-కుబేర్) సిస్టమ్ ద్వారా ఎలక్ట్రానిక్ విధానంలో ఉదయం 10.30 - 11:00 గంటల మధ్య సమర్పించాలి.

**వేలం ఫలితం**

5. వేలం ఫలితాన్ని, అదే రోజున భారతీయ రిజర్వు బ్యాంకు తన వెబ్‌సైట్‌లో ప్రదర్శించును. విజయవంతమయిన బిడ్డర్లచే చెల్లింపును **ఫిబ్రవరి 05, 2025** తేదీన చేయాల్సివుంటుంది.

**చెల్లింపు విధానం**

6. విజయవంతమయిన బిడ్డర్లు భారతీయ రిజర్వు బ్యాంకు, ముంబయి / హైదరాబాదు వద్ద చెల్లించదగు నగదు, బ్యాంకర్స్ చెక్కు/ పే ఆర్డర్, డిమాండ్ డ్రాఫ్టు రూపంలోను లేదా భారతీయ రిజర్వు బ్యాంకు, ముంబయి (పోర్టు) / హైదరాబాదు తో గల వారి ఖాతా పేరిట చెక్ రూపంలోగాని బ్యాంకు పనివేళలు ముగియడానికి ముందుగా **ఫిబ్రవరి 05, 2025** తేదీన చెల్లింపులను చెయ్యాలి.

**కాలవ్యవధి**

7. స్టాకు 22 సంవత్సరాల కాలపరిమితిని కలిగి ఉంటుంది. స్టాకు కాలపరిమితి **ఫిబ్రవరి 05, 2025** వ తేదీన ప్రారంభమవుతుంది.

**తిరిగి చెల్లింపు తేదీ**

8. రుణాన్ని **ఫిబ్రవరి 05, 2047** తేదీన తిరిగి చెల్లించడమవుతుంది.

**వడ్డీ రేటు**

9. వేలంలో నిర్ణయించిన కట్ ఆఫ్ ఈల్డు వేలంపాటలో విక్రయించిన స్టాకు పై ఏడాదికి కూపన్ రేటు శాతంగా వుంటుంది. వడ్డీని ఆగస్టు **05**వ తేదీన మరియు **ఫిబ్రవరి 05వ** తేదీన చెల్లించడం జరుగుతుంది.

**సెక్యూరిటీల అర్హత**

**10.** ప్రభుత్వ స్టాకులో పెట్టుబడిని 1949, బ్యాంకింగు రెగ్యులేషను చట్టంలోని 24వ విభాగం క్రింద స్టాట్యుటరీ లిక్విడిటీ దామాషా (ఎస్.ఎల్.అర్) ప్రయోజనంకోసం బ్యాంకులచే ప్రభుత్వ సెక్యూరిటీలలో అర్హతగల పెట్టుబడిగా పరిగణించడమవుతుంది. స్టాకులు, సంసిద్ధంగా ముందుకు పంపే సదుపాయంకోసం అర్హత కలిగి ఉంటాయి.

**హైదరాబాద్,**
**31-01-2025.**

**కె. రామకృష్ణా రావు,**
*ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,*
*ఆర్థిక శాఖ.*

## రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీల వేలంలో పోటీలేని వేలందారుల సౌకర్యంకోసం సవరించిన పథకం

*(సాధారణ ప్రకటనలోని 2వ అనుబంధం)*

### ఐ. ఉద్దేశం:

ప్రభుత్వ సెక్యూరిటీలలో విస్తృతంగా పాల్గొనడాన్ని, రిటైలు హోల్డింగును ప్రోత్సహించే ఉద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీల వేలంలో పోటీలేని ప్రాతిపదికపై అర్హులైన వ్యక్తులు, సంస్థలు పాల్గొనడాన్ని అనుమతించాలని ప్రతిపాదించడమయింది. ఆప్రకారంగా, ప్రకటితపైకంలో 10వ శాతంవరకు పోటీలేని బిడ్లను రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీల వేలంలలో అంగీకరించడమవుతుంది. సవరించిన పైకం ప్రకటితపైకం పరిమితిలోపలే వుంటుంది.

### ఐఐ. అర్హత:

రాష్ట్రప్రభుత్వ సెక్యూరిటీల వేలంలలో పోటీలేని ప్రాతిపదికపై పాల్గొనడానికి ఈక్రింది షరతులను నెరవేర్చిన ఇన్వెస్టర్లకు అవకాశముంటుంది.

(1) భారతీయ రిజర్వుబ్యాంకుతో కరెంటు అకౌంటు (సి.ఎ) లేదా సబ్సిడరీ జనరలు లెడ్జరు (ఎస్.జి.ఎల్) నిర్వహించకపోవడం.

**మినహాయింపు:** ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (ఆర్.ఆర్.బి.లు), సహకార బ్యాంకులను వాటి చట్టబద్ధమైన పరిమితుల దృష్ట్యా ఈ పథకం క్రింద వర్తింపచేయాలి.

(2) ఒక్కొక్క వేలానికి ప్రకటిత పైకం (ముద్రితధర)లో 1 శాతానికి మించని పైకం కోసం ఒకే ఒక బిడ్‌ను వేయాలి.

(3) ఈ పథకాన్ని అందించె ఏదేని ఒక బ్యాంకు లేదా పి.డి. ద్వారా వారి వేలం పాటను సమర్పించినట్టి.

**మినహాయింపులు:** భారతీయ రిజర్వుబ్యాంకుతో ఎస్.జి.ఎల్. అకౌంటును, కరెంటు అకౌంటును నిర్వహించే ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (ఆర్.ఆర్.బి.లు), సహకార బ్యాంకులు, తమ పోటీలేని బిడ్లను నేరుగా సమర్పించడానికి అర్హత కల్గి వుంటాయి.

**ఐఐఐ. వర్తింపు:**

పైన పేర్కొన్న షరతులకు లోబడి, పోటీలేని ప్రాతిపదికపై బిడ్లలో పాల్గొనడానికై, ఫర్ములు, కంపెనీలు, కార్పొరేటు సంస్థలు, సంస్థలు, ప్రావిడెంటుఫండ్లు, ట్రస్టులు, ఆర్.బి.ఐ నిర్దిష్టపరచిన విధంగా ఏదైనా ఇతర సంస్థతో సహా ఎవరైనా వ్యక్తికి అవకాశంవుంది. రాష్ట్రప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడికి బిడ్డింగుకోసం కనీసపైకం రూ.10,000/- (ముద్రితధర)లుగాను, అటుతర్వాత రూ. 10,000/-ల గుణిజాలలోను వుంటుంది.

**ఐ౧.ఇతర నిర్వహణ మార్గదర్శకాలు:**

1. రిటైలు ఇన్వెస్టరు, బ్యాంకుతో గిల్ట్ అకౌంటు (కన్‌స్టిట్యూయంట్ సబ్సిదరీ జనరలు లెడ్జరు (సి.ఎస్.జి.ఎల్.) సౌకర్యంక్రింద) ను లేదా ఎవరిద్వారా తాము పాల్గొనాలనుకున్నారో, వారిద్వారా పి.డి.ని నిర్వహించాలన్నది తప్పనిసరికాదు. అయితే, ఇన్వెస్టరు ఈ పథకంక్రింద సింగల్ బిడ్డను మాత్రమే వేయగలుగుతారు. ఇన్వెస్టరు సింగల్ బిడ్డును మాత్రమే చేస్తున్నారనే అంశానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని బ్యాంకు లేదా పి.డి. సదరు ఇన్వెస్టరు నుండి పొంది, రికార్డులో వుంచాలి.

2. ఒక్కొక్క బ్యాంకు లేదా పి.డి తమ ప్రతినిధుల నుండి అందిన స్థిర ఉత్తరవుల ఆధారంగా ఎన్‌డిఎస్‌ల ద్వారా దరఖాస్తు వారీ బిడ్లను సమర్పించవచ్చును. ఇతరుల నుండి (అంటే ప్రతినిధులు కాని వారు) అందిన స్థిర ఉత్తరువులను పిడిఓకు భౌతిక దరఖాస్తు నమూనాలలో సమర్పించనగును. కస్టమర్లందరి పూర్తి మొత్తానికి భౌతిక దరఖాస్తు సింగిల్ బిడ్‌తో వుండాలి. ఒక్కొక్క కస్టమరు వివరాలను అంటే, పేరు, మొత్తాన్ని బిడ్‌కు జతపరచిన అనుబంధంలో సమకూర్చాలి.

3. బ్యాంకు లేదా పి.డి.కు పోటీలేని విభాగంక్రింద కేటాయింపు, పోటీ బిడ్డింగు ప్రాతిపదికపై వేలంలో ప్రస్తావించిన వెయిటెడ్ సగటు దిగుబడి రేటు వద్ద వుంటుంది. బ్యాంకు లేదా పి.డి. తమ క్లయింట్లనుండి చెల్లింపు పొందిందా అనేవిషయంతో నిమిత్తంలేకుండా, జారీ తేదీన చెల్లింపుపై సదరుబ్యాంకు లేదా పి.డి.కి సెక్యూరిటీలను జారీచేయడమవుతుంది.

4. బిడ్డులోని సగటుపైకం రిజర్వుడ్ పైకం (అంటే ప్రకటిత పైకంలో 10వ శాతం) కంటె ఎక్కువగా వున్న సందర్భంలో దామాషాప్రకారం కేటాయింపు చేయడమవుతుంది. పాక్షిక కేటాయింపుల సందర్భంలో పారదర్శకమైన రీతిలో తమ క్లయింట్లకు సెక్యూరిటీలను తగురీతిగా కేటాయించడమనేది బ్యాంకు లేదా పి.డి యొక్క బాధ్యతగా వుంటుంది.

5. బిడ్లలోని సగటుపైకం, రిజర్వుడ్ పైకం కంటే తక్కువగావున్న సందర్భంలో ఆ తేడాను ప్రకటిత పైకంలోని పోటీ భాగానికి తీసుకోవడమవుతుంది.

6. ఆర్.బి.ఐ. సెక్యూరిటీని ఎస్.జి.ఎల్. రూపంలో మాత్రమే జారీచేస్తుంది. ఆర్.బి.ఐ., బ్యాంకు లేదా పి.డి. పేర్కొన్నవిధంగా వారి మెయిన్ ఎస్.జి.ఎల్. అకౌంటులోగాని, సి.ఎస్.జి.ఎల్. అకౌంటులోగాని జమచేస్తుంది.మెయిన్ ఎస్.జి.ఎల్. అకౌంటుకు జమచేసే సౌకర్యం తమ అనుబంధ సంస్థలుకానట్టి ఇన్వెస్టర్లకు సేవలందించే ఏకైక కార్యం నిమిత్తమేవుంది. అందుచేత బ్యాంకు లేదా పి.డి. తమ ఎస్.జి.ఎల్. అకౌంటు మరియు సి.ఎస్.జి.ఎల్. అకౌంటుకు జమచేయవలసిన పైకాలు (ముద్రితధర)ను, పోటీలేని బిడ్లను వేసేసమయంలోనే స్పష్టంగా పేర్కొనవలసివుంటుంది. దరిమిలా ఇన్వెస్టరు కోరికమేరకు మెయిన్ ఎస్.జి.ఎల్. అకౌంటునుండి భౌతికరూపంలో డెలివరీ అనుమతించదగివుంటుంది.

7. తమ క్లయింట్లకు సెక్యూరిటీలను అందచేయవలసిన బాధ్యత బ్యాంకు లేదా పి.డిపైనే వుంటుంది అసాధారణ సందర్భాలలో తప్ప క్లయింట్లకు సెక్యూరిటీల బదిలీ, వాటి జారీ తేదీనుండి అయిదు పనిదినాలలోపల పూర్తికావాలి.

8. బ్యాంకు లేదా పి.డి. తమ క్లయింట్లకు ఈసేవలను అందించినందుకు బ్రోకరేజి/కమీషను/సర్వీసు చార్జీలుగా రూ. 100/-లకు ఆరు పైసలవరకు రికవరీచేయవచ్చు. అయితే, అట్టిఖర్చులను క్లయింట్లనుండి విడిగా రికవరీచేసి, అకౌంటు చేయవచ్చును. దానిని ధరలోకి చేర్చరాదు. సెక్యూరిటీ జారీ తేదీకి దరిమిలా సెక్యూరిటీల బదిలీని అమలుపరచిన సందర్భంలో, బ్యాంకుకు లేదా పి.డి.కి క్లయింటు చెల్లించదగిన ప్రతిఫలపైకంలో జారీ తేదీనుండి అయిన వడ్డీకూడా చేరివుంటుంది.

**9.** సెక్యూరిటీలధర, వర్తించదగినచోట్ల అయిన వడ్డీ, బ్రోకరేజి/కమీషను/సర్వీసు చార్జీల నిమిత్తం క్లయింట్లనుండి చెల్లింపులు పొందే విధానాలను క్లయింటుతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం బ్యాంకు లేదా పి.డి రూపొందించవచ్చును. ఫండింగు ఖర్చులువంటి ఎటువంటి ఇతర ఖర్చులను ధరలలో చేర్చరాదు లేదా క్లయింటు నుండి రికవరీ చేయరాదు.

**10.** భారతీయ రిజర్వుబ్యాంకు (బ్యాంకు) నిర్దిష్టపరచిన నిర్ణీత కాలపరిమితిలోపల అప్పుడప్పుడు కోరిన విధంగా, సదరు బ్యాంకుకు ఈ పథకంక్రింద కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని బ్యాంకులు, పి.డి.లు సమకూర్చవలసి వుంటుంది.

**పథకంసమీక్ష:**

పైన ప్రస్తావించిన మార్గదర్శకాలు, బ్యాంకు సమీక్షకు లోబడివుంటాయి. ఆ ప్రకారంగా, అవసరమైనట్లైతే మరియు అవసరమని భావించినప్పుడు, ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, మార్పు చేయడమవుతుంది.

**హైదరాబాద్,**
**31-01-2025.**

**కె. రామకృష్ణా రావు,**
*ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,*
*ఆర్థిక శాఖ.*

## పత్రికా ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం, మొత్తం **రూ. 1000.00** కోట్ల (నామమాత్రంగ) పైకం నిమిత్తం **22** సంవత్సరాల కాలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ స్టాకు ( సెక్యూరిటీలు) విక్రయాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తున్నది. వేలాన్ని, **ఫిబ్రవరి 04, 2025** తేదీన తమ ముంబాయి కార్యాలయంలో భారతీయ రిజర్వు బ్యాంకు నిర్వహిస్తుంది.

**హైదరాబాద్,**
**31-01-2025.**

**కె. రామకృష్ణా రావు,**
*ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,*
*ఆర్థిక శాఖ.*

——x——

Printed and Published by the Commissioner of Printing, Government of Telangana at Government Central Press, Chanchalguda, Hyderabad.